కర్నూలు | నంద్యాల
వార్త
14 నవంబర్ , 2024 గురువారం పేజీలు 4

# మోటార్ సైకిళ్ళ దొంగ అరెస్టు

**- ఎనిమిది మోటార్ సైకిళ్లు స్వాధీనం : డిఎస్పీ రవికుమార్**



**ఆళ్లగడ్డ, నవంబర్ 13,ప్రభాతవార్త:** పలు బైక్ దొంగతనాల కేసుల దర్యాప్తులో భాగంగా జిల్లా ఎసీ ్ప అదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పీ రవికుమార్ పట్టణ సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో నిఘా ఉంచి పలు ప్రాంతాల్లో వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మణకుమార్‌ను అరెస్టు చేసి సుమారు 8 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నామని ఆళ్లగడ్డ డిఎస్పీ రవికుమార్ తెలిపారు. బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ పలు మోటార్ సైకిళ్ళ చోరీ కేసుల్లో లక్ష్మీకుమార్ నిందితుడిగా ఉన్నారన్నారు. ముద్దాయిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈకేసులో చక్కని ప్రతిభ చూపి నిందితుడిని పట్టుకునేందుకు కృషిచేసిన పట్టణ ఎస్ఐ నగినా, హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్ సుబ్బరాజు, మహమ్మద్ రఫీ, కాసిం, పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రజలు తమ మోటార్‌సైకిళ్ళను పార్కింగ్ చేసినప్పుడు జాగ్రత్త వహించాలని, డైనమిక్ లాకింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో పట్టణ సిఐ చిరంజీవి, పట్టణ ఎస్ఐ షేక్ నగినా, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికపై.. బలాత్కారం..!

- బాలికపై కన్నేసిన సర్పంచ్..
- అర్ధరాత్రి మరో ఇద్దరితో కలసి అత్యాచారానికి యత్నం..
- తాతా మెలుకువతో పరారు.. పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు..
- ఫోక్సో చట్టం కింద కేసు నమోదు..



**"రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ కరువవుతోంది..ఎక్కడ చూసినా ఆడపిల్లలపై అత్యాచారాలు, మూకుమ్మడి అఘాయిత్యాలు, వేధింపులతో ఆడపిల్లలు నిత్యం ఎక్కడో ఒకచోట బాధింపబడుతూనే ఉన్నారు..కాగా తాజాగా కోసిగి మండలం కడదొడ్డి గ్రామంలో ఓ బాలికపై ఆ గ్రామసర్పంచ్ బలత్కారం చేయబోయాడు.. గ్రామానికి పెద్దదిక్కుగా ఉంటూ గ్రామంలోని సమస్యలను పరిష్కారించాల్సిన ఆ గ్రామ సర్పంచ్‌బాలికపై కన్నేసి బలత్కారించేందు మరో ఇద్దరితో కలసి అత్యాచార యత్నానికి పాల్పడడంతో గ్రామం ఒక్కసారిగా మూగబోయింది.. ఇదిజరిగి రెండు వారాలైనా గ్రామంలో ఎవరికి చెప్పకోలేక వారు కుమిలిపోయారు.. అయితే ఆ నోట ఈ నోట పడిన ఈ దారుణం గురించిసంచలనంరేగింది.. దీంతో బాలికపై బలత్కారం విషయం నెట్టింట్లో హల్‌చల్ చేసింది.. చివరికి బాదితురాలి తరుపున వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు"..**

**కడదొడ్డి(కోసిగి), నవంబరు 13, ప్రభాతవార్త**

కోసిగి మండలంలోని తుంగభద్ర నదికి అతి సమీపంలో ఉన్న కడదొడ్డి గ్రామంలో ఓ కుటుంబం ఉపాధి నిమిత్తం కడుపు చేత పట్టుకునివలస వెళ్లారు..8వ తరగతి చదువుతున్న తన కూతురును చదువు నిమిత్తం తాతతో పాటు గ్రామంలోనే ఉంచి వెళ్లారు..తల్లిదండ్రులు వలసవెళ్లడంతో తాత, బాలిక మాత్రమే ఇంట్లో ఉంటున్నారు.. కాగా ఇదే గ్రామానికి చెందిన సర్పంచ్ గ్రామస్తుల బాగోగులు చూడాల్సింది పోయిఏకంగా ఆ బాలికపై కన్నేసాడు.. బాలిక తల్లిదండ్రులు లేని కారణంగా ఒంటరిగా ఉంటుం దని భావించిన ఆ గ్రామ సర్పంచ్ మరో ఇద్దరిని తీసుకుని అర్ధరాత్రి వేళ వారి ఇంటికి వెళ్లారు.. పక్కనే నిద్రిస్తున్న బాలిక వద్దకు వెళ్లి బలత్కారం చేయబోయాడు.. ఇందుకు మరో ఇద్దరు అదే గ్రామ స్తులు సహకరించడంతో అత్యాచా రానికి యత్నిం చాడు.. అంతేకాక బాలిక అరవకుండ గా నోటిని గట్టిగా మూసేసాడు.. కానీ ఈ అలికిడికి మేలుకున్న తాత ఈ సంఘటనను చూసి గట్టిగా కేకలు వేసాడు..

• వివరాలు 2లో

# సాయిఈశ్వరుడు హత్యకేసు.. కొట్టివేత

- సాయిఈశ్వరుడి హత్యకేసులో బైరెడ్డి రాజశేఖరెడ్డి ప్రమేయంలేదని కేసుకొట్టివేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు
- బైరెడ్డితోపాటు 9మందికి ఊరటలభించడంతో ఆనందోత్సవాలలో అభిమానులు
- వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర యువనాయకులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని కలిసిన అభినందించిన అనుచరవర్గం





**పగిడ్యాల, నవంబరు 13,ప్రభాతవార్త**

నందికొట్కూరు మార్కెట్‌యార్డుమాజీ వైస్ చైర్మెన్ సాయి ఈశ్వరుడి హత్యకేసులో ప్రజాప్రతినిధుల కోర్టు (ఫాస్ట్‌ట్రాక్ కోర్టు) బైరెడ్డి రాజశేఖరెడ్డి ప్రమేయంలేదనీ బుధవారం కేసుకొట్టివేసింది. మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, బైరెడ్డి సిద్దార్థరెడ్డితోపాటు 7మంది నిర్దోషులుగా తేల్చింది. దీంతో బైరెడ్డి రాజశేఖరెడ్డితోపాటు 9మందికి ఊరట లభించింది. దీంతో పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలో వారి అభిమానులు బాణసంచా పేల్చి అనందోత్సవాలలో మునిగిపోయారు. 2014మార్చి 15న కర్నూలు లోని వెంకట రమణకాలనీలో నందికొట్కూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మెన్ సాయిఈశ్వరుడు హత్యకు గురికావడంతో కర్నూలు మూడవ పట్టణపోలీస్‌స్టేషన్‌లో 14మందిపై కేసునమోదు చేశారు. అయితే చికన్ భాష- ఎ1, బోయ మద్దిలేటి -ఎ2,బోయ నాగరాజు -ఎ3, పూడూరు రామకృష్ణ -ఎ4, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి -ఎ5, బైరెడ్డి శేషశయనారెడ్డి -6, బైరెడ్డి రాజశేఖరెడ్డి -ఎ7, వడ్డె విజయ్ -ఎ8, సద్దాహుశేన్ - ఎ9, వినోద్ -ఎ10,వడ్డె అంజి ఎ11, బోయ శ్రీనివాసులు - ఎ12, సురేంద్ర - ఎ 13, రాఘవేంద్రారెడ్డి -ఎ 14, విచారణ లో పిటీసన్ వేయడంతో కేసు విచారణలో సంబందలేదనీ కొట్టివేశారు. ఈకే సులో బైరెడ్డి శేషశయనారెడ్డి- ఎ6, నాగరాజు- ఎ3, వడ్డె విజయ్ కుమార్-ఎ8 మృతి చెందారు. ఈ హత్యకేసులో ఏలాంటి సంబం ధాలు లేకపోవడంతోపాటు సాక్షాదారులు నిరూపణ కాకపోవడంతో కేసు కొట్టివేశారు. ఈసంమా చారం తెలియడంతో పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలలో వారి అభిమానులు బాణసంచాపేల్చి సంబరాల్లో మునిగిపోయారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో బైరెడ్డి రాజశేఖరెడ్డి అనుచరవర్గం పల్లె సత్యనారాయణ రెడ్డి, బూషిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, దొంతుల వెంకటేశ్వర్లు, రాజబాబు, లింగేశ్వరెడ్డి, జగదీశ్వ రెడ్డి, మద్దిలేటి బస్టాండు బాణసంచాకాల్చారు. సంబరాలుచేసుకున్నారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అనుచరులైన మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చారు. అక్రమ కేసులు న్యాయస్థానాలముందు నిలబడవని సత్యం ఎప్పటికైనా గెలుస్తుందనీ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి తెలిపారు.



## గవర్నర్‌ను.. మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరి యు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాజ్ భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి



**మంత్రాలయం,నవంబర్ 13,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఐటిశాఖమంత్రి నారాలోకేష్‌ను కోరారు.బుధవారం రాజధాని ప్రాంతమైన అమరావతిలో మంత్రితో ప్రత్యేకంగా కలిశారు.ముఖ్యంగా నియోజకవర్గంలో తాగు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు.అదేవిధంగా సిసిరోడ్లు, డ్రేనేజీల నిర్మాణానికి కూడా విరివిగా నిధులు మంజూరుచేసి ఆదుకోవాలన్నారు.ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## నల్లమల ఘాట్ రోడ్డులో భారీ ట్రాఫిక్ జామ్..!



: ట్రాఫిక్ జామ్‌పై పోలీసులు రంగ ప్రవేశం
: సాయంత్రం సమయంలో భారీ గా వాహనాలు నిలిపివేత
: కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్
: గంటల తరబడి ప్రయాణికులు అడవిమార్గంలోనే తిప్పలు

**ఆత్మకూరు,నవంబర్13,ప్రభాతవార్త:** కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి ఎన్‌హెచ్340సి నల్లమల ఘాట్ రోడ్డులో బుధవారం భారీ ట్రాఫిక్ జామ్‌కు అంతరాయం ఏర్పడింది. ఆత్మకూరు, దోర్నాల, రోళ్ళపెంట ఘాట్ రోడ్డులో భారీ వాహనాలు నిలిచి పోవడంతో సమాచారం అందుకున్న ఆత్మకూరు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే ఈలోపే ట్రాఫిక్ జామ్ భారీస్థాయిలో వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ లేకుండా వాహనాలను పంపించేందుకు పోలీసులు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గంటల తరబడి వాహనాలలోనే ప్రయాణికులు అడవి మార్గంలో తప్పని తిప్పలుగా మారిందని వివిధ వాహనదారులు వాపోతున్నారు. సాయంత్రం 5గంటలనుంచి రాత్రి 8గంటలు దాటిన ట్రాఫిక్ జామ్ నియంత్రణ కాలేదు. మార్గ మద్యలో ఓ వాహనం అడ్డుగా నిలచి పోవడంతో అటూ వైపు గుంటూరు, ఇటూ వైపు కర్నూలు, మరో వైపు శ్రీశైలం వెళ్లే వివిధ వాహనాలు రోడ్డుపై భారీ స్థాయిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాపిక్ జామ్ గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కార్తీకమాసంలో శివ భక్తాదులకు.. అటవీశాఖ అడ్డంకులు

: పాదయాత్రగా వెళ్లే భక్తులను అడ్డుకున్న సిబ్బంది
: వెంకటాపురం మీదుగా శ్రీశైలం పాదయాత్రగా వెళ్లండి
: భక్తులకు అన్ని విదాలుగా అటవీశాఖ మౌళిక సదుపాయాలు కల్పిస్తాం
: బైర్లూటి రేంజర్ కృష్ణప్రసాద్



**ఆత్మకూరు,నవంబర్13,ప్రభాతవార్త:** కార్తీకమాసంలో శివభక్తులకు అటవీశాఖ అడ్డంకులు ఎదురవుతున్నాయని చెప్పవచ్చు. బుదవారం మండల పరిధిలోని బైర్లూటి చెక్కుపోస్టు సమీపంలో శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తాదులను అడ్డుకోవడం జరిగిందని పలువురు భక్తులు మీడియా దృష్టికి తీసుకవచ్చారు. భక్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పాములపాడు మండల కేంద్రంలో ఇస్కాల, ఇతర గ్రామాల నుంచి భక్తాదులు నల్లమల అడవిలో మార్గం గుండా శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరేందుకు కుటుంబ సభ్యులతో కలసి వివిద వాహనల ద్వారా బైర్లూటికి చేరుకున్నారు. అయితే అక్కడ అటవీశాఖ అధికారులు ముఖ ద్వారం నుంచి వెళ్లకూడదని అటవీ ఆకాంక్షలు ఉన్నాయని భక్తులకు తెలిపారు. వెంటనే భక్తాదులు మేము ఇక్కడి నుంచి శ్రీశైలం పాదయాత్రగా వెళ్లాలని అక్కడ దాదాపు గంట సేపు భక్తులు ఆందోళన కార్యక్రమం చేపట్టే విదంగా కొనసాగించారు. అయితే ఈ విషయం మీడియా దృష్టికి వెల్లడంతో అటవీశాఖ అధికారులు శివరాత్రి, ఉగాది పండుగకు వెళ్లే భక్తుల పాదయాత్ర పాతమార్గంలోనే వెళ్లాలని సలహాలు ఇవ్వడం జరిగింది. కార్తీకమాసంలో భక్తులకు నల్లమల అడవులోనే సప్తశివాలాయలు ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో అడవిలోనే పాదయాత్ర కొనసాగించాల్సి ఉంటుంది. అటవీ నిబందనల ప్రకారంగా అధికార యంత్రాంగం రోజుకోఒక నిబందనలు పాటిస్తున్నారు. వెంకటాపురం నుంచి పాతమార్గంలోనే శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్లాలని అటవీశాక అధికారులు ఆదేశాలు ఇచ్చిన్నట్లు సమాచారం.

ఈ విషయంపై బైర్లూటి రేంజర్ క్రిష్ణప్రసాద్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... కార్తీకమాసంలో శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులకు బైర్లూటి ముఖ ద్వారం నుంచి అనుమతి లేదన్నారు. పాత మార్గం నుంచి శివభక్తులు పాదయాత్రగా వెళ్లాలని బైర్లూటి రేంజర్ క్రిష ్ణప్రసాద్ ప్రభాతవార్తతో తెలియజేశారు. భక్తుల మనోబావాలు దెబ్బతిసే విదంగా అటవీశాఖ అధికారులు ప్రవర్తించరని అన్నారు. భక్తులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా అటవీశాఖ అధికార యంత్రాంగం ముందుంటుందని ప్రభాతవార్తతో చరవాణి ద్వారా మాట్లాడారు..

# జిల్లాలో యురేనియం తవ్వకాలు జరగవు : టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 13, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండల పరిధిలోని యురేనియం తవ్వకాలు జరుపుతున్నారని ప్రజల జీవితాలు దుర్భరం కానున్నాయని వైసీపీ ఎమ్మెల్యే మరియు వైసీపీ వారు ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా గత 20 రోజుల నుండి ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తు అసత్య ప్రచారం చేశారని అయితే ఎట్టి పరిస్థితుల్లో్ల కర్నూలు జిల్లాలో యురేనియం తవ్వకాలు నిర్వహించడం లేదని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి తెలిపారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కప్పట్రాళ్ళ బొజ్జమ్మ,మాని ్వ దేవేంద్రప్పలతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు, నిజనిర్ధారణ కమిటీ అక్కడికి వెళ్లి నిజ నిజాలు తెలుసుకొని నివేదిక కోరిన తరువాత 5వ తేదిన పత్తికొండ, కోడుమూరు శాసనసభ్యులు కెఈ శా ్యంకుమార్, బొగ్గుల దస్తగిరి, ఆలూరు టిడిపి ఇంచార్జీ వీరభద్రగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెపి,జనసేన పార్టీలకు చెందిన వారితో కలిసి వెళ్లి విచారణ చేయగా వైసీపీ ప్రభుత్వ హయాంలో తవ్వకాలకు సంబంధించిన జిఓ విడుదల చేసిందని తెలిపారు. ఈ అంశాలన్ని కూడ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా సాక్షాత్తు రాష్ట్ర శాసన సభలో ప్రకటన చేయడం జరిగిందన్నారు. కర్నూలు యురేనియం తవ్వకాలు చేపట్టడం లేదని ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. నామినెటేడ్ పదవుల్లో జిల్లాకు పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. కార్యక్రమలో పార్టీ నాయకులు డి జేమ్స్, షేక్షావలి, కె.చంద్రకాంత్, రామచంద్రనాయుడు, పి రవికుమార్ మల్లెల పుల్లారెడ్డి, శ్రీనివాసులు, బేతం కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డబుల్ లైన్ నిర్మాణం కోసం పోలాలు పరిశీలన

**- పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్**



**చిప్పగిరి,నవంబరు 13,ప్రభాతవార్త :** చిప్పగిరి గుంతకల్లు రహదారి పక్కన రైల్వే బ్రిడ్జి దగ్గర డబుల్ లైన్ నిర్మాణం కోసం బుధవారం పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ రైల్వే లైన్‌కు సంబంధించిన పొలాలను ఆర్ఓఆర్ రికార్డులను పరిశీలించారు. చిప్పగిరి ఇంచార్జ్ తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత,సర్వే నారాయణ,విఆర్ఓలు తదితరులు పాల్గొని ఆర్డీఓ భరత్ నాయక్‌కు,రైల్వే డబుల్ లైన్ నిర్మాణం కోసం చేపట్టే పొలాలు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆర్డీఓ భరత్ నాయక్ మాట్లాడుతూ రైల్వే డబుల్ లైన్ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. పొలాలకు సంబంధించిన రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. రైతులు ఏవైన పొలాలకు సంబంధించిన సమస్యలు ఉంటే తెలియజేయాలని ఆర్డీఓ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ గ్రామ కార్యదర్శులు పిఎం గోవిందప్ప,తలారి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన చేయండి



**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లా కలెక్టరు రాజకుమారి బుదవారము పాణ్యం, నంద్యాల మండలాల్లో వివిద కార్యాలయాలు, సిసిరోడ్లను చెక్ చేయడముతో పాటు ఫార్మసిస్టుపనై క్రమశిక్షణా చర్యలకు అదేశాలు జారీ చేయడముతో పాటు విద్యార్థులకు మెను ప్రకారము మధ్యహ్నాము బోజనము ఏర్పాట్లుఓ పాటు మెరుగైన విద్యా బోదన చేయాలని సిసిరోడ్ల నిర్మాణములో నాణ్యత పాటించాలని అదేశాలు జారీ చేశారు.బుదవారము కలెక్టరు రాజకుమారి పాణ్యం మండలంలోంని మద్దూరు గ్రామంలో ఉన్న ప్రాదమిక అరోగ్య కేంద్రమును అకస్మికంగా తనికీ చేశారు. అక ్కడ రికార్డులను పరిశీలించడముతో పాటు ఓపి ప్రసవాల వివారాలను మెడికల్ అఫీసరును అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో7 పాటు ప్రసవాల రిజిస్టరు మందుల స్టాక్ వివరాలు ఇతర వైద్య రికార్డులను పరిశీలించి అసుపత్రి ఎపనితీరు సక్రయంగా లేదని పనితీరు మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టరు మెడికల్ అఫీసరును అదేశించారు. ఔషద స్టాక్ రిజిస్టరు పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని కలెక్టరు అరాతీశారు ఫార్మిసిస్టు పనితీరు సక్రమంగా లేక పోవడముతో క్రమశిక్షణా చర్యలు గైకొనాలని జిల్లా వైద్యఅరోగ్య శాఖ అదికారిని అదేశించారు. అసుపత్రి పరిసర ప్రాంతాలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్య చర్యలు చేపట్టి పరిశుబ్రంగా ఉంచుకోవాలనికలెక్టరు అదేశించారు. బిపి ఫుగరు పరిక్షలు ఎలా నిర్వహిస్తున్నా రని ప్రశ్నిస్తు కలెక్టరు స్వయంగా వైద్య సిబ్బందిచే పరిక్షలు చేయించుకున్నారుఈ ఔషదహెల్త్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అరోగ్య కేంద్రాదికారి డాక్టరు సునీత ఇతర వైద్య సిబ్బంది అసుపత్రిలో ఉన్నారు. పాఠశాలలు తనికీ చేస్తూ మద్దూరు గ్రామంలోనే కలెక్టరు ప్రాదమిక, జిల్లా పరిషత్ పాఠశాలను తనికీ చేశారు.ప్రాదమిక ఉన్నత పాఠశాల, జిల్లాపరిసత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతము తక్కువగా ఉందని గ్రామంలో ఇంటింటికి తిరిగి బడిఈడుఎ పిల్లలను గుర్తించి నమోదు చేయించాలని కలెక్టరు ప్రదానోపా ద్యాయులు టీచర్లను అదేశించారు. పాఠశాల్లోవిద్యార్థులకు ప్రభుత్వం మెనూ ప్రక గరము అందిస్తున్న అహార పదార్థాల నాన్యతను పరిశీలిస్తూ కలెక్టరు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాల మైదానము తరగతి గదులు చెట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరిశు బ్రంగా ఉంచుకోవాలకలెక్టరు అదేశించారు. మనబడి మన భవిషత్తుకింద చేపట్టిన పాఠశాల భవన నిర్మాణాల పనులను కలెక్టరు పరిశీలించారు విద్యార్తులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాదించేందుకు విద్యార్థులకు మెరుగైన విద్యాబోదన అదించాలని ఉపాద్యాయులను కలెక్టరు అదేశించారు.

**చాపరేవులల్లో సిసి రోడ్ల తనికీ**

నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా చేస్తున్న సిసిరోడ్ల పనులను కలెక్టరు తనికీ చేశారు. అక్కడ పనులు నాన్యతగా చేపట్టాలని సిసరోడ్లు 30సంవత్సరాల పాటు ఉండాలని చెప్పారు., సంక్రాంతికి సిసి రోడ్ల నిర్మాణలు పూర్తి చేయాలని నిర్వాహకులకు అదేశాలు జారీ చేశారు.

## వైసీపీ నాయకులపై .. సీఐకు ఫిర్యాదు

**కౌతాళం, నవంబర్13, ప్రభాతవార్త;** మండలంలోని రౌడూరు గ్రామంలో వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, మానవతా దృక్పథం లేకుండా ప్రవర్తిస్తున్నారని గ్రామస్తులు, టీడీపీ నాయకులు సురేష్‌నాయుడు, సీనియర్ నాయకులు కురువ వీరేష్, గ్రామ కూటమి నాయకులు కౌతాళం సీఐ అశోక్‌కుమార్‌కు చేశారు. ఈ మేరకు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో సీఐను కలిసి సమస్యను విన్నవించారు. గ్రామానికి తాగునీటిని అందిస్తున్న ఊరికి దగ్గరలో ఉన్న చెరువు నుంచి పైపులైన్‌ను పగలగొట్టి పొలాలకు దగ్గరలో గుంత చేసుకుని పొలాలకు సరఫరా చేసుకుంటున్నారన్నారు. గ్రామస్తులు, సంబంధిత అధికారులు ఎంత చెప్పినా కూడా వినకుండా వారి పని వారు చేసుకుని వెళ్తున్నారన్నారు. వేసవికాలం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని అనుకున్నా, ఈ వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు అదుపు లేకుండా పోతుందన్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు సీఐను కోరారు.

## బాలికపై.. బలాత్కారం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అత్యాచారం చేయబోయిన సర్పంచ్ ఈ కేకలకు భయపడి బాలికను వదిలి పారిపోయాడు..ఈ సర్పంచ్‌తో పాటు సహకరించిన మరో ఇద్దరు కూడా పక్కనే ఉన్న పొలాల్లోకి పారిపోయారు.. అనంతరం జరిగిన విషయాన్ని బాలిక తన తాతకు తెలియజేసింది.. వచ్చిన వారిని గుర్తు పట్టినట్లు తెలిపి బోరునా ఏడ్చింది.. కాగా బాలికకు ఎలాంటి అఘాయిత్యం జరగలేదు..సర్పంచ్ మరో ఇద్దరు కలసి చేసిన ఈ దారుణాన్ని వలస వెళ్లిన తల్లిదండ్రులకు బాలికతో పాటు తాత తెలియజేసారు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు కడదొడ్డి గ్రామం చేరుకుని బాలికను ఓదార్చారు. .గ్రామాన్ని పరిరక్షించాల్సిన గ్రామ నాయకుడే ఇలా అఘాయిత్యానికి పాల్పడడం వారు జీర్ణించుకోలేక పోయారు.. వెంటనే పోలీసు స్టేషన్‌కు వెళ్లి తన కూతురుకు జరిగిన దారుణాన్ని గురించి పోలీసులకు ఫిర్యాదు చేసారు.. గ్రామ సర్పంచ్‌తో పాటు మరో ఇద్దరు ఇందుకు పాల్పడినట్లు తెలిపారు.. బాలికతో పాటు తల్లిదండ్రులు ఇచ్చినఫిర్యాదు మేరకు సంఘటనను పరిశీలించి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.. మరి పరారిలో ఉన్ననిందితులను పట్టుకునేందుకు వేట ప్రారంభించినట్లు తెలిపారు.. కాగా ఆడపిల్లలకు రక్షణ విషయంలో పోలీసుల వైఖరి ఎలా ఉంటుందో వేచిచూడాల్సిందే..

## సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించండి



**హోళగుంద, నవంబర్13, ప్రభాతవార్త:** సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లు పడుతున్న కష్టాలను ఆయన డిప్యూటీ సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో సర్పంచ్ ఖాతాల నుండి దారి మళ్లించిన నిధులను తిరిగి జమ చేయాల్సిందిగా వారు కోరారు. అలాగే కొన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు లేకుండానే గ్రామసభలు నిర్వహిస్తున్నారని దీని పై దృష్టిసారించాలని అలాగే గ్రామసభలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలను పిలిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్‌ల కోసం అనుక్షణం పోరాడుతున్న పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డికి సర్పంచ్ సంఘం డివిజన్ అధ్యక్షులు ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోరాడేవారు ఉన్నంతవరకు సర్పంచ్‌లకు ఎటువంటి కష్టాలురావని వారు పేర్కొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలి

**- మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి**




**గడివేముల, నవంబర్13, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బిలకలగడూరు, గడివేముల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు తెలియజేశారు. రబీలో పంటల బీమాకు సంబంధించి రైతులే స్వయంగా పంటల ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిశంబర్ 15వ తేదీ వరకు ప్రీమియం చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు. ఒక ఎకరా వరికి రూ.126, మినుములకు ఎకరాకు రూ.48, పప్పుశనగకు ఎకరాకు రూ.84, ఉల్లికి ఎకరాకు రూ.90, వేరుశనగకు ఎకరాకు రూ.64 చొప్పున ప్రీమియం ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. రబీలో సాధారణ విత్తన పంపిణీ కింద వేరుశనగ క్వింటాల్‌కు రూ.5760, శనగపప్పుకు రూ.7050 రైతులకు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. అలాగే వేరుశనగ రకాలు లేపాక్షి, కదిరి, పప్పుశనగలో జేజీ-11 రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రబీ సీజన్‌లో పంటలను సాగుచేసిన రైతులు ఈనెల 17వ తేదీన పంటల నమోదు ప్రారంభమవుతుందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద పాసు పుస్తకం జిరాక్స్, వన్‌బీ, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను అందించి పంటల నమోదు చేసుకోవాలన్నారు.

## నేటి నుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**- గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరెడ్డి**

**గడివేముల, నవంబర్13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు స్థానిక గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయాల ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించడం, 17న ఆటల పోటీలు, 18న పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. కావునా గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జాతీయస్థాయి పోటీలకు ఉరుకుంద విద్యార్థి ఎంపిక..

**- విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు**



**కౌతాళం, నవంబర్13, ప్రభాతవార్త;** మండలంలోని ఉరుకుంద జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఓంకార్ అనే విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ, హెచ్ఎం గట్టూరి ఈరన్న తెలిపారు. ఈ మేరకు బుధవారం విద్యార్థిని ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన గుంటూరు జిల్లాలో రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో విద్యార్థి ఓంకార్ మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే బేస్ బాల్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితోనే మానవుని జీవన మనుగడ సాధ్యం

**- వైసీపీ రాష్ట్ర యూత్ లీడర్ వై.ప్రదీప్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త;** నేటి పోటీ ప్రపంచంలో మానవ జీవన మనుగడ చాలా కష్టంగా మారిందని, స్వయం ఉపాధితోనే యువత ముందుకెళ్లినప్పుడే మానవుని జీవన మనుగడ సాధ్యమవుతుందని వైఎస్సార్సీపీ రాష్ట్ర యూత్ లీడర్ వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపంలోని క్వాలిటీ బనియన్ సెంటర్ 1వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు. బనియన్ సెంటర్ యజమాని కుమార్‌గౌడ్ దంపతులు ప్రదీప్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి, వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా పూజలు చేపట్టారు. అనంతరం బాణసంచా కాల్చి వైభవంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యూత్ లీడర్ వై.ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకున్నా ప్రభుత్వ ఉద్యోగాలకు నోచుకోలేక స్వయం ఉపాధి వైపు నేటి యువత ఆసక్తి చూపుతున్నారన్నారు. అందుకే వారి జీవితాలు బంగారు భవిష్యత్‌గా మారుతుందన్నారు. ప్రొపరేటర యజమాని కుమార్‌గౌడ్ ప్రదీప్‌రెడ్డికి శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి**

**ఆత్మకూరు, నవంబర్13, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ఆవరణంలో జాబ్‌మేళ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విదంగా స్కిల్ డౌలప్‌మెంట్ కార్పోరేషన్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థులో దాగి ఉన్న నైపుణ్యం వెలిక తీసి జాబ్‌మేళ నిర్వహించి ప్రవేట్ కంపెనీలలో పనిచేసే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. ఈ ఉద్యోగ అవకాశాలో అర్హాత ఉన్న అభ్యర్థుల వివరాలను జాబ్‌మేళ ద్వారా తయారు చేస్తామని అన్నారు. ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగాల కోసం వెళ్లే అభ్యర్థులు 18 నుంచి 45 సంవత్సరాలు ఉండాలని గుర్తించారు. ఈనెల 18వతేదిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరోసారి నిరుద్యోగులకు జాబ్‌మేళ నిర్వహించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. పదోతరగతి, ఐటిఐ, డిప్లొమ, ఇంటర్, డిగ్రీ, బిటెక్, పిజి పూర్తి చేసిన అభ్యర్థులను అర్హులు అవుతారని అన్నారు. పూర్తి వివరాల కోసం రామకృష్ణయాదవ్ 6303244165, మహేష్ నాయక్ 7673902328 నెంబరులను సంప్రదించాలన్నారు.



## మద్దికెరలో మత ప్రచారకులను అడ్డుకున్నారు



**మద్దికెర,నవంబరు 13,ప్రభాతవార్త :** మద్దికెర మండల కేంద్రంలోని క్రైస్తవ సంఘం మతం వారిని గ్రామంలోని విశ్వ హిందూ పరిషత్,ఆర్ఎస్ఎస్,హిందువులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు క్రిస్టియన్ సంఘం వారు గ్రామంలోని గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడంతో హిందూ మతానికి చెందిన కొందరు వారిని అడ్డుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లామన్నారు. బలవంతపు మత మార్పిడులు జరపకూడదని చట్టాలు రూపకల్పన చేసినప్పటికీ కొందరు ఇదే పనిగా వారికి జీవనోపాధిగా బాగా ఉందని అదే పనిగా ప్రచార రూపకల్పన ఏర్పరచుకుని గ్రామంలోని కొన్ని ఏరియాలలో కొందరితో పరిచయం ఏర్పరచుకుని వారి ద్వారా క్రైస్తవ మతము గురించి బోధనలు జరుపుతూ వారిని ఆకర్షించే విధంగా పలు దఫాలుగా వారిని సంప్రదించి ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. భారతదేశం సర్వమత సమ్మేళనం,ఎవరికి ఇష్టం వచ్చిన మతాన్ని వారు స్వీకరించవచ్చు,బలవంతంగా బహుమతులతో మతంలోకి దింపడం భావ్యం కాదని మా వాదన అని వారు తెలిపారు.

## నేటి బాలలే రేపటి పౌరులు....

**- కర్నూలు కతోలిక పీఠాధిపతి మోస్ట్ రెవరెండ్ బిషప్ జ్వాన్నే**



**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త;** నేటి బాలలే రేపటి పౌరులు అని కర్నూలు కతోలిక పీఠాధిపతి మోస్ట్ రెవరెండ్ బిషప్ జ్వాన్నే పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని సెయిర్ ఆంతోనీ వారి పాఠశాలల సముదాయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేపట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి భవిష్యత్ నిర్మాతలు కావాలంటే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా వినాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. నంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జాన్‌డేవిడ్, ఆదోని విచారణకర్తలు ఫాదర్ ఽలోఓఆ విజయరాజ్, పాఠశాల హెచ్ఎం కేశవయ్య, మారెన్న, సిస్టర్ రేణుక, ఉపాధ్యాయులు నిర్మలామేరి, సిస్టర్ శౌరీలు, ప్రకాశమ్మ, శాంతి, నరసన్న, రవి, సామువేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత డిఎస్సీ శిక్షణకు ధరఖాస్తుల స్వీకరణ

**నంద్యాల టెక్కె, నవంబర్ 13, ప్రభాతవార్తః**

ఉచిత డిఎస్సీ-2024 శిక్షణ కొరకు ఈనెల 14వ తేదిలోపు ధరఖాస్తు చేసుకోవాలని నంద్యాల జిల్లా బిసి సంక్షేమ అధికారి పి ముస్తాక్ అహమ్మద్ తెలిపారు. అసక్తిగల వారు ధరఖాస్తు చేసుకోవాలని వారికి రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షణతోపాటు స్టైఫండ్ అభ్యసన సామాగ్రి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి రెండు నెలల పాటు శిక్షణ ఉంటుందని బిసి, ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ అభ్యర్థులు తమ బయోడెటాతోపాటు పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, బిఎడ్, టిటిసి ధృవీకరణ పత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్షరూపాయల లోపు ఉండాలని, టెట్ నందు అర్హత సాధించిన వారు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు బిఎస్ఎన్ఎల్ క్వార్టర్స్‌లోగల జిల్లా వెనకబడిన తరగతుల మరియు సాధికారత అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## బాపురంలో పొలం పిలుస్తుంది..!



**పెద్దకడుబూరు,నవంబరు 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బాపురం గ్రామంలో ఏఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రైతులతో కలిసి ఏఓ వరప్రసాద్ కందిపంటను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై వ్యవసాయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు కోతకు వచ్చే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుని పంటలు కాపాడుకోవాలన్నారు. ఖరీఫ్ 2024లో కరువు కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయ సిబ్బంది సేకరించడం జరిగిందని అందుకు సంబంధించిన రైతులు తమ ఆధార్,బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్ కాపీలను ఈ నెల 16వ తేదీలోపు ఆయా గ్రామాలలో ఆర్‌బికె కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సిబ్బందికి అందచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**కొత్తపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్తః** గ్రామాల్లో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ కేశవ హెచ్చరించారు. మండలంలోని గువ్వకుంట్ల గ్రామంలో ఎస్ఐ కేశవ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు శాంతికి ప్రతిరూపాలు అన్నారు. అలాంటి గ్రామాల్లో ప్రజలు గొడవలకు, అల్లర్లకు ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో పేకాట అడడం, నాటుసారా క్రయ విక్రయాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. అటువంటివి జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గుట్కా, పాన్‌పరాగ్,ఖైని వంటివి ఎక్కడా అమ్మరాదన్నారు. చిన్నపిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వరాదన్నారు. లైసెన్స్‌లు లేకుండా ఏవరు వాహనాలు నడపరాదన్నారు. అలా చేస్తే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినవారవుతారని వారికి శిక్ష తప్పదన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలికి ఆర్థిక సాయం..

**కోసిగి, నవంబరు 13, ప్రభాతవార్త :**



కోసిగి మేజరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న లక్ష్మిదేవి(59) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాంది..మృతురాలు లక్ష్మిదేవి పంచాయతీ కార్యాలయంలో సుమారు 35 సంవత్సరాలుగా తాత్కాలిక ఉద్యోగిగా విధుల నిర్వహిస్తున్నారు.. అయితే ఇటీవల లక్ష్మిదేవి ఆయసంతో బాధపడేది..చికిత్స చేయించినా కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. కాగా పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అయ్యమ్మ అంత్యక్రియల నిమిత్తం పంచాయతీ నిధుల నుండి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.. ఈ మేరకు బుధవారం గ్రామ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్యరాజు, రాజేష్‌లు మృతి చెందిన లక్ష్మిదేవి కుటుంబాన్ని సందర్శించి మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పదివేల రూపాయల నగదును అందించారు.. పంచాయతీ నుండి ఏమైన బకాయిలు రావాల్సి ఉంటే నిబంధలన ప్రకారం చెల్లిస్తామని కార్యదర్శి తెలిపారు..వీరితోపాటు వార్డు సభ్యులు సన్నక్కి ఈరన్న, వక్రాణి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు..

## యురేనియం తవ్వకాలను నిలిపివేయాలని సీఎం ఆదేశించడం హర్షణీయం

**- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరినాయుడు**



**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త,** కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో యురేనియం తవ్వకాలను జరపకుండా నిలిపివేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరినాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు ప్రజలు ఆందోళనలను విరమించారన్నారు. ప్రజల సంక్షేమాన్ని గుర్తించి, యురేనియం తవ్వకాలు జరపవద్దని ఆదేశించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఎవ్వూ భయాందోళనలు చెందవద్దని జిల్లా కలెక్టర్ కూడా విజ్ఞప్తి చేశారన్నారు. ఆ ప్రాంత ప్రజలు సీఎం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**ఆలూరు,నవంబరు 13,ప్రభాతవార్త**



నేటి నుండి 20వ తేదీ వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మొగలవల్లి శాఖ గ్రంథాలయ అధికారి కె విజయభాస్కర్ తెలిపారు. బుధవారం మొలగవల్లి సర్పంచ్ మోహన్‌రాజు, పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడుల చేతుల మీదుగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల నందు పాఠకులు, ప్రముఖులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారోత్సవాలలో ప్రతిరోజు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. బాలల దినోత్సవం,పుస్తక ప్రదర్శన, వ్యాసరచన,క్విజ్,వకృత్వ,క్రీడల పోటీలు,మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## సబ్‌జైలును సందర్శించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి



**ఆదోనిలీగల్, నవంబర్13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని స్పెషల్ సబ్ జైలును బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి సందర్శించారు. అక్కడ ఖైదీల వివరాలను సంబంధిత జలు అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. ఉన్నత న్యాయసేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ ద్వారా అందిస్తున్న మెరుగైన ఉచిత న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ మనోహర్, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ సి.ఆనంద్, జైలు పర్యవేక్షణాదికారి నజీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని గుర్తించండి

**దేవనకొండ,నవంబరు 13,ప్రభాతవార్త**

దేవనకొండ క్రాస్ రోడ్డు సమీపంలోని కుంకనూరు రెవెన్యూ పరిధిలో సర్వేనంబర్ 591,597లో వివాదాస్పద ప్రభుత్వ భూమిని గుర్తించాలని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్,తహశీల్దార్ లోకేశ్వరరావు,రెవెన్యూ సర్వేయర్లకు సూచించారు. అయితే ఆయా సర్వేనంబర్లలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వెంచర్లు వేసి ప్లాట్లను అమ్మడం జరిగిందని ఆ సర్వే నెంబర్లలో 591 ప్రభుత్వ భూమిని తేల్చాలని ప్రజాసంఘాలు కోరడం జరిగింది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు,సర్వేయర్లు ప్రభుత్వ భూములను తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. కొలతలు వేసి ఏ సర్వేనెంబర్లు ప్రభుత్వ భూములు ఉన్నాయని అధికారికంగా వివరిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## గ్రంథాలయాలు అధునిక దేవాయలాలు

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, నవంబరు 13,ప్రభాతవార్త :** గ్రంథాలయాలు అధునికదేవాలయాలనీ పగిడ్యాల గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో బుధవారం అమె మాట్లాడుతూ 57వ గ్రంథాలయ వారోత్సవాలు 14వతేదీ నుండి 22వతేదీవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 14నగ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా బాలదినోత్సవం, 15వ పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మారదద్రవ్యాలపై అవగాహన- పుస్తకపఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట, 17 కవిసమ్మెళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న పాఠశాలలవిద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వపు,క్విజ్, క్రీడాపోటీలు, 10న మహిళలకు వివిధ కార్యక్రమాలలో పోటీలు నిర్వహించుట, రంగవల్లి- అల్లికలు 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన సామూహిక స్వీయపఠనతో వారోత్సవాల ముగింపువేడులు ఉంటాయనీ కావున అందరు పాల్గొని గ్రంథాయ వారోత్సవానలు విజయవంతం చేయాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ కోరారు.

## మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం..

**:- సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలి**

**:- భూరీసర్వేలో జరిగిన అవకతవకలను సవరణ చేయాలి : ఎంపిపి ఎర్ర నాగప్ప**



**తుగ్గలి,నవంబరు 13,ప్రభాతవార్త :** మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఎంపిపి అద్దంకి ఎర్రనాగప్ప అన్నారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి అద్దంకి ఎర్రనాగప్ప అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా విద్య,వైద్యం,వ్యవసాయ, పశు వైద్య,ఆర్‌డబ్ల్యుఎస్, ఎన్ఆర్ఈజిఎస్ అధికారులతో పాటు మరిన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు సమయపాలన పాటించని వారిపై ఎంపిపి అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి బాధ్యతాయుతంగా సమయపాలన పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి ఎర్రనాగప్ప మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి,ప్రజాసంక్షేమం,మొదలైన అంశాలపై ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించేదే సర్వసభ్య సమావేశం అని అన్నారు. సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలు,గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరించాలన్నారు. సచివాలయం అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చాలా సందర్భాల్లో తాను సచివాలయాలను తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. అయితే తనిఖీలలో చాలామంది సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సమయపాలన పాటించకుండ తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో భూరీసర్వేలో చాలా అవకతవకలు జరిగాయని అన్నారు. వాటిని రెవెన్యూ అధికారులు సమగ్రంగా భూరీసర్వే నిర్వహించి సవరణ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ విశ్వమోహన్,జడ్‌పిటిసి పులికొండ నాయక్,డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,కోఆప్షన్ మెంబర్ చాంద్‌భాషా, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పక్కాగృహా నిర్మాణాలను వేగం చేయండి



**ఆళ్లగడ్డ, నవంబర్ 13, ప్రభాతవార్తః** ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల కింద మంజూరైన పక్కా గృహా నిర్మాణాలు లబ్దిదారులు వేగవంతం చేయాలని హౌసింగ్ ఈఈ హరిగోపాల్ తెలిపారు. బుధవారం రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంఏవై అర్బన్ పథకం కింద మండలానికి 64 గృహాలు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో గ్రూప్ లెవెల్ 23, స్లాబ్ 41 వరకు నిర్మాణాలు జరిగాయన్నారు. వీటిని డిసెంబర్ 31 లోపు పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే 55 గృహాలు బేస్‌మట్టం లెవెల్‌లో ఉన్నాయన్నారు. అలాగే పిఎంఏవై గ్రామీణ పథకం కింద 85 గృహాలు మంజూరు అయ్యాయని ఇందులో రూఫ్ లెవెల్ 42, స్లాబ్ లెవెల్ 31, బెస్‌మట్టం వరకు 12 నిర్మాణాలు జరిగాయన్నారు. వీటిని 2025 మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే ఉపాధి హామి పథకం కింద మరుగుదొడ్ల నిర్మాణాలు కూడ చేపట్టాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో ఏఈ నాగరాజు, ఉపాధి ఏపిఓ ప్రతాప్, ఈసి సుబ్బన్న వర్కు ఇన్‌స్పెక్టర్లు ఆనంద్, ప్రసాద్, ఇంజనీర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**- సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపెద్దలు యన్.కాంతారెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయుల బృందం..**



**వెల్దుర్తి,నవంబర్13,ప్రభాతవార్త :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్.బోయినపల్లి హైస్కూల్ హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్‌ను బుధవారం సన్మానించారు.మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో గ్రామపెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో సిఎం చంద్రబాబునాయుడు,మంత్రి నారాలోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్‌కు శాలువ,పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా కాంతారెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలోని హైస్కూల్ ఉపాధ్యాయునికి రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రి చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కడం ఆనందదాయకమన్నారు.మా గ్రామానికి గర్వకారణమన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థులకు తన వంతు పూర్తి సహాకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు , నాగభూషణంశెట్టి,శ్రీనివాసరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం చేసుకోండి.. ప్రమాద భీమా పొందండి..!



**మద్దికెర,నవంబరు 13,ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలోని ప్రతి కార్యకర్తకు, నాయకులకు,ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రమాద భీమా రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందని మద్దికెర టౌన్ ప్రెసిడెంట్ గద్దం రామాంజి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికి రూ.5లక్షల ప్రమాద భీమా పార్టీ నుండి లభిస్తుందన్నారు. కావున గ్రామంలో ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ జంబునాథ్ రాయుడు,టైలర్ మాస్టర్,భాష తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు అన్నిరంగాల్లో నైపుణ్యం అవసరం

**- నేటి బాలలే రేపటి పౌరులు : ముచ్చలపూరి శ్రీనివాసులు**





**అవుకు, నవంబర్ 13, ప్రభాతవార్త:** బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని విద్యార్థులకు మరియు ప్రభాతవార్త పాఠకుల కోసం ప్రత్యేక కథనం. అవుకు మండలంలో 2024లో స్థాపించబడిన మదర్ మోడల్ స్కూల్ గత 24 సంవత్సరాల నుండి విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణను నైపుణ్యాన్ని అందిస్తు వస్తుంది. ఇప్పుడు నియోజకవర్గంలో మాత్రమే కాకుండా జిల్లాలో కూడ మదర్ మోడల్ స్కూల్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహిస్తు విద్యార్థులను ఈ పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తుంది. గత ఏడాది వచ్చిన 10వ తరగతి ఫలితాల్లో 595 మార్కులతో నంద్యాల జిల్లాలో రెండవ స్థానంలో ఉంది. అదేవిధంగా మండలంలో గత 10 సంవత్సరాల నుండి అగ్రస్థానంలో ఉండి మండలంలోని విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ మరియు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తుంది. పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లో కూడ మదర్ మోడల్ స్కూల్‌కు ప్రత్యేకస్థానం ఉంది. గత నెల సెప్టెంబర్‌లో నిర్వహించి జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు నంద్యాలో నిర్వహించగా మదర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ చాంఫియన్ షిప్ కైవసం చేసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయి విజయవాడలో జరిగిన పోటీల్లో పాల్గొని మదర్‌మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈపోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇలా మదర్‌మోడల్ స్కూల్ యొక్క పేరును జిల్లా నుండి రాష్ట్రాల నుండి దేశంలో మారుమోగే విధంగా విద్యార్థులను స్కూల్ యాజమాన్యం తీర్చిదిద్దుతుంది. ఈ పోటీ ప్రపంచాన్ని విద్యార్థులు ఎదుర్కొనే విధంగా విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడ మదర్‌మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. ఈసందర్భంగా మదర్‌మోడల్ స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపూరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో రాణించాలంటే పిల్లలకు న్నిరంగాల్లో నైపుణ్యం తప్పనిసరి అని చదువుతోపాటు అదనపు అంశాలపై అవగాహన అవసరమని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని ఆయన తెలిపారు. నిజంగా పిల్లలను అర్థం చేసుకొని వారి అభిరుచులకు తగ్గట్లు ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. స్కూల్‌లో చేర్పిస్తే తల్లిదండ్రులు తమ పని అయిపోయిందని భావిస్తుంటారని ఆయన తెలిపారు. పిల్లలకు మార్కులు ఒక్కటే లక్ష్యంగా కాకుండా అన్నిరంగాల్లో పిల్లలను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును విజయవంతం చేయాలి

**:- జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ**



**ఆలూరు,నవంబరు 13,ప్రభాతవార్త**

ఈ నెల 18వ తేదీన కర్నూలులో నిర్వహించనున్న ఉమ్మడి కర్నూలు జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు పెద్దఎత్తున మాదిగ సోదరులు తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆలూరు పట్టణంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఏపిలో గ్రూప్-1,డిఎల్, జేఎల్,డిఎస్సి,పోలీస్ కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ నియామక ప్రక్రియను ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ అమలయ్యేంతవరకు నిలుపుదల చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తమ అధినేత,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సానుకూల దృక్పథంతో విజ్ఞప్తి చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 18న కర్నూలులో జరిగే కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాల మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు ముఖ్యఅతిథులుగా మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని పేర్కొన్నారు. విశిష్ట అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ,ఏపి రాష్ట్ర ఎంఎస్పి అధ్యక్షులు విశ్వనాథ్ మాదిగ,రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగలు హాజరు కానున్నారని చెప్పారు. కావున జిల్లాలో ఉన్న మాదిగ,మాదిగ ఉప కులాల ప్రజాస్వామిక వాదులు,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 18న సచివాలయాల వద్ద ధర్నా



**నందికొట్కూరు,నవంబర్ 13,ప్రభాతవార్త:**

పేదలకు గ్రామాలలో ఇంటి నిర్మాణం కోసం మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెట్లు ఇళ్ళ స్థలాలు ఇచ్చి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతు ఈ నెల 18న సచివాలయాల వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సి.పి.యం.నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో ధర్నా పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి, పట్టణ నాయకులు ఎం.శ్రీనువాసులు మాట్లాడుతు వైసిపి ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు సెంటు స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇవ్వడంతో అవి పునాది నిర్మాణానికి కూడ సరిపోలేదని దీంతో చాల మంది ఇళ్ళు నిర్మించుకోలేక పోయారని వారు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి పేదలకు ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహానంది, దినేష్, పటాన్ మౌలాలి, కృష్ణ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యలో రాయితీ కల్పించండి

**కర్నూలు విద్య, నవంబర్ 13, ప్రభాతవార్త:**

జర్నలిస్టుల పిల్లలకు విద్యలో రాయితీ కల్పించాలని ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు డిఈఓ శ్యాముల్ పాల్‌ను కలిశారు. ఈసందర్భంగా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యలో 50 శాతం రాయితీపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన బుధవారం జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్ నగర నాయకులు బ్రహ్మయ్య, విజయ కరణ్, ఎర్రమల, నర్సిరెడ్డి, పర్శ, సుందర్‌రాజులు డిఈఓ శ్యాముల్‌పాల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టుల పిల్లల విద్య రాయితీపై చర్చించారు. త్వరలో కలెక్టరు అదేశానుసారం ఉత్తర్వులు ఇస్తామని హామి ఇచ్చారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ పోరాట ఫలితంగా త్వరలో జర్నలిస్టుల పిల్లలకు విద్యలో రాయితీ అందనుందని తెలిపారు.

# మహిళల అక్షరాస్యత అభివృద్ధికి మూలం



**పాములపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త:** మహిళల అక్షరాస్యత అభివృద్ధికి మూలమని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనం నందు అక్షరాస్యత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీడిఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఎంపిక చేసి ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవాలి, చదువు నేర్చుకుని అక్షరజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. మహిళల చదువు దేశాభివృద్ధికి మూలమని చెప్పారు. చదువుకు సంబంధించిన ఏ విషయమైన విద్యాశాఖాధికారులను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో చదువును ప్రతి ఒక్కరు పెంపొందించుకొని అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, వెలుగు ఏపీఎం ఉమా మహేశ్వరీ, సిసిలు పాల్గొన్నారు.

# సమాజంలోని మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**:-మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్**



**మాధవరం(మంత్రాలయం),నవంబర్ 13,ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మోసాలపై విధా ర్యర్థులు అప్రమత్తంగా ఉండాలని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు.బుధవారం మాధవరంలో ఉన్న హైస్కూల్ విధ్యార్థులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థినీ,విధ్యార్థులు బ్యాడ్,గుడ్‌టచ్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు.తల్లిదండ్రులు విధ్యార్థులకు వివిధ అంశాలపై చర్చించాలన్నారు.బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు.ఎవరికి కూడా బ్యాంకు ఖాతా నంబర్,ఆధార్ కారర్డు నంబర్‌లు ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు.ఎవరుకూడా గొడవల జోలికి వెళ్ళకూడదన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం భోజరాజు పోలిస్ సిబ్బంది భాస్కర్,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యపైనఅవగాహన ప్రతిఒక్కరికి తప్పనిసరి

**- ఎంపిడిఓ సుమిత్రమ్మ**




**పగిడ్యాల, నవంబరు 13,ప్రభాతవార్త :** విద్యపైన అవగాహన ప్రతి ఒక్కరికి తప్పనిసరి అనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ,ఉల్లాస్ ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారి కె.వెంకటరమణ అన్నారు. స్థానిక శ్రీశక్తిభవనంతో బుధవారం మండలస్థాయిలో వాలంటీర్లకు శిక్షణాకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరాక్షరాస్యులైన వయోజనులైన పొదుపు సంఘాలలోని మహిళలకు రాయడం, చదవడం, సంఖ్యా శాస్త్రం, కళలు, వృత్తినైపుణ్యం, క్రీడలు ,వినోదాలు మొదలకు కార్యక్రమాలు చేపట్టడం ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమన్నారు. దేశంలో 25 కోట్లకు పైబడి నిరాక్షరాస్యులు ఉన్నారనీ, అందులో 9కోట్లకు పైగా పురుషులు, 16 కోట్లకు పైగా మహిళలు ఉన్నారన్నారు. పనులు చేసుకున్న అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు నిరక్షరాస్యులైన వయోజనులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వాలంటీర్లు పనిచేయవలసిన బాధ్యత ఎంతైనావుందనీ ఎంపిడిఓ సుమి త్రమ్మ, ఉల్లాస్ ప్రోగ్రామం పర్యవేక్షణ అధికారి కె.వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విధ్యాశాఖాధికారి యర్రం మురళీమోహన్‌రెడ్డి, ఎపిఎం కళావతి, మండల సమాఖ్యాఓబి నిర్మల, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వెలుగోడులో పొలం పిసుస్తోంది కార్యక్రమం




**వెలుగోడు, నవంబర్ 13, ప్రభాతవార్త:**

వెలుగోడు మండలం వెలుగోడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించి వ్యవసాయ శాఖ ద్వారా ప్రస్తుతం అమలుపరుస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈసందర్బంగా ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంట కోత దశలో ఉన్నదని వరి కోసిన తరువాత రెండవ పంటగా అపరాలు అయిన మినుము లేదా పెసర, అలుసంద సాగుచేయాలని దీని వల్ల భూమిలోని చౌడు తగ్గి భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. ప్రస్తుత రబీలో సాగైన జొన్న పంటను కాండం తొలిచే పురుగు మరియు కత్తెరపురుగు ఆశించడం జరిగిందని వీటి నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఇందుకు ఎకరాకు 6-8 లింగాకర్షణ బుట్టలను అక్కడక్కడ పక్షిస్థావరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నచో కార్బోఫ్యురాన్ 8-10 కేజిల మొక్క సుడులలో వేసుకోవాలి లేదా ఐమా మెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఉల్లి జిల్లా యూనిట్‌గా పంటల భీమా పథకంలో చేర్చారని తెల్చారు. కంది, మినుము, మిరప పంట సాగులో సస్యరణక్ష చర్యలు చేపట్టాలని రైతులకు ఏవో పవన్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో ఏవో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, నాగమణి, ఉద్యాన సహాయకులు వెంకట శివుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష్ణ స్వామి, నాగేంద్ర రైతులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**- ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు**



**పగిడ్యాల, నవంబరు 13,ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయనీ ఎపి మోడల్‌స్కూల్ ఇన్‌చార్జ్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో క్రీడాపోటీలను ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. క్రీడలవల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరదారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. కబడీ, ఖో-ఖో, పరుగుపందెం, వ్యాసరచన, వకృత్వపుపోటీలు, చెస్, చిత్రలేఖనం, మొదలగు పోటీలు నిర్వహించారు. విజేతలకు బాలల దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేయడం జరుగుతుందనీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలి

**- ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్**



**గడివేముల, నవంబర్13, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు సంబంధించి 12వ వేతన సవరణ కమిషన్‌ను తక్షణమే నియమించాలని, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను చెల్లించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.మహబూబ్‌బాషా, ఎ.నాగన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడారు. 2023 జూలై నుంచి నూతన పీఆర్‌సీ అమలు కావాల్సి ఉందన్నారు. అయితే ఇంతవరకు వేతన సవరణ కమీషన్‌ను ఏర్పాటు చేయకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం ఏశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పీఆర్‌సీ కమిషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అంతవరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించి అమలు చేయాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలైన పీఎఫ్, లోన్‌లు, ఏపీజీఎల్ఐ ఫైనల్ మెచ్యూరిటీ మొత్తాలను అలాగే ఆర్జిత సెలవుల నగదును తక్షణమే ఉపాధ్యాయుల ఖాతాలకు జమ చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్ రూపొందించి డైట్ మరియు జూనియర లెక్చరర్లు, అలాగే ఉప విద్యాశాఖ అధిఆరులు తదితర పదోన్నతులను ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులకు లీడర్‌షిప్, ఎఫ్ఎల్ఎన్ రెసిడెన్షియల్ శిక్షణా తరగతులను రద్దు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించాలన్నారు. డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామన్నారు. డిశంబర్ 16, 17 తేదీల్లో జిల్లాస్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి, మహిళా కార్యదర్శి యు.కవిత, మండలశాఖ అధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్.బాలస్వామి, సీనియర్ నాయకులు ఎస్.శ్రీనివాసులు, వి.సుబ్బరాయుడు, జి.వెంకటేశ్వర్లు, నాగయ్య, చంద్రశేఖర ఆచారి, పి.మల్లికార్జునయ్య, శ్రీరాములు,, లక్ష్మణ్‌కుమార్, చంద్రావతి, లక్ష్మిదేవి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పంట రైతులకు లాభదాయకం

**- జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు,**



**పాములపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త:**

ఆయిల్ పంటలు రైతులకు ఎంతో లాభదాయకమని జిల్లా ఉద్యానశాఖాధికారి నాగారాజు అన్నారు. బుధవారం మండల పరధిలోని ఎర్రగూడూరు గ్రామంలో ఉద్యానశాఖ, పతాంజలి కంపెనీ వారు సంయుక్తంగా ఆయిల్ పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా ఉద్యానశాఖాధికారి నాగరాజు మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా ఆయిల్ ఫాం మొక్కలకు రాయితీని కల్పించామని, నీటి వసతి ఉన్న రైతులు తప్పకుండా అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పతాంజలి కంపెనీ ద్వారా మొక్కలను రైతులకు ఉచితంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. మొక్కలు తుదిదశకు వచ్చిన తరువాత కంపెనీవారే గెలలను విక్రయిస్తారని తెలిపారు. త్వరలో ఆయిల్ ఫాం కలెక్షన్ సెంటర్‌ను పతాంజలి కంపెనీవారు ప్రారంభిస్తారని పతాంజలి కంపెనీ జనరల్ మేనేజర్ వెంకట రమణ వివరించారు. అసక్తిగల రైతులు ఉద్యాన అధికారులను కానీ, రైతు భరోసా కేంద్రాల్లో గానీ సంప్రదించాలని సూచించారు. గ్రామంలో రైతు జనార్ధన్ 5 ఎకరాల భూమిలో ఆయిల్ ఫాం మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఏడిఎ ఆంజనేయులు, ఉద్యాన అధికారి చందన, నంద్యాల పట్టుపరిశ్రమ శాఖ ఉప సంచాలకులు పరమేశ్వరీ, ఆత్మకూరు పట్టుపరిశ్రమశాఖ సహాయ సంచాలకులు నగేష్, వ్యవసాయ సిబ్బంది, సాజిద్, పతాంజలి కంపెనీ సిబ్బంది రామకృష్ణ, మహాదేవ్, పవన్, మదు, మౌనిక, రవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక,రైతాంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం




**ఆదోని,నవంబరు 13,ప్రభాతవార్త**

కార్మిక,రైతాంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దామని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బి వెంకప్ప,ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు,సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబులు అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో అఖిలపక్ష సంఘాల ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటియుసి వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వసంపదులు సృష్టించే కార్మిక వర్గం ప్రజలకు తిండి పెట్టే రైతాంగంపై పెనుభారం మోపిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా గత 10ఏళ్ల నుండి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు రూ.19.28లక్షల కోట్లు రుణమాఫీ,పన్ను రాయితీ ప్రోత్సహాలు పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా భారీ పరిశ్రమలు, గనులు,సముద్రతీరాన్ని కార్పొరేట్లకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతున్నదన్నారు. దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్‌లు రైతులకు యమశాపంగా మారాయన్నారు. తక్షణమే నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఈ నెల 26న జరిగే ర్యాలీ సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాజు,ఏఐకెఎస్ జిల్లా నాయకులు వెంకటేసులు,లక్ష్మారెడ్డి,ఏఐటియుసి పట్టణ కార్యదర్శి ఎంకన్న,సిఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న,పట్టణ కార్యదర్శి పిఎస్ గోపాల్,ఐఎఫ్‌టియు నాయకులు అఖండ,రసూల్,నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెమాను గ్రామంలో పొలం-పిలుస్తోంది

**నందికొట్కూరు,నవంబర్ 13,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వడ్డెమాను, కోనేటమ్మపలి గ్రామాలలో వ్యవసాయశాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏడిఏ విజయశేఖర్, మండల వ్యవసాయశాఖ అధికారి షేక్షావలి పంటలకు సంభందించి రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.కే. సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# కప్పట్రాళ్ల బొజ్జమ్మను సన్మానించిన జిల్లా టిడిపి నాయకులు



**దేవనకొండ,నవంబరు 13,ప్రభాతవార్త :** రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులను టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,ఎంపి నాగరాజు,కూడ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం కర్నూలు తెదేపా కార్యాలయంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం తను చేసిన సేవలను గుర్తించి అధిష్టానం వాల్మీకి,బోయ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్,ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకులు,బోయలకు న్యాయంచే కూర్చేవిధంగా పనిచేస్తానన్నారు.

# తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మాణం చేపట్టాలి

**- రైతు సంఘం నాయకుల డిమాండ్**



**కౌతాళంరూరల్, నవంబర్13, ప్రభాతవార్త;** తుంగబద్ర నదిపై వరద కాలువ గానీ రైట్ కెనాల్ గానీ నిర్మించాలని మండల సర్వసభ్య సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు బుధవారం కౌతాళంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతునా్రన్నారు. రైతులను ఆదుకోవడానికి తుంగభద్ర నదిపై వరద కాలువ లేదా రైట్ కెనాల్ నిర్మించాలని, అధికారులు సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మండలాన్ని ఆనుకుని తుంగభద్ర నది ప్రవహిస్తుందన్నారు. ఆ నది నీరు మనం ఉపయోగించుకుంటే మన మండలం సస్యశ్యమలమవుతుందన్నారు. ప్రతి సంవత్సరం వరదల సందర్భంగా 70, 80 టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతుందన్నారు. ఈ ప్రాంతంలో సమాంతర కాలువ తీస్తే జిల్లా మొత్తానికి తాగు, సాగునీరు అందించొచ్చన్నరు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బరాయుడు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో ప్రబుత్వం తుంగభద్ర నదిపై సీకలపర్వి వద్ద బ్రిడ్జి కమ్ బ్యారేజజ నిర్మించడానికి నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. కర్ణాటక ప్రబుత్వం ఆ రైతులకు సాగు, తాగునీరు కోసం కెనాల్ నిర్మిస్తుందన్నరు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రైతులకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి బి.ఈరన్న, నాయకులు ఉలిగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఇంటికా ఆసుపత్రికా..!?

: మున్సపాల్టి నీలిలలు చూడతరమా?
: ఇక్కడ పేదోడికి ఒక న్యాయం
బడాబాబులకు మరొక న్యాయం



నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి

మున్సపాల్టి అదికారులు అనుకంటే ఏదైన చేస్తారు అనేది ఇక్కడ చాలా స్పష్టముగా అర్థము అవుతోంది. అదేనండి రాజులు తలుచుకుంటే దెబ్బలకు కోదువనా? అలాగే పెట్టే వారు మన వాడు అయితే కడ బంతిలో కూర్చున్నా అన్ని పుస్కలంగా దొరుకుతాయానే సామేతలాగా అక్కడి మున్సపాల్టి అదికారులు తలచుకుంటే ఏదైన చేస్తారు. బడాబాలుకు స్థలాలు దారాదత్తము చేస్తారు అకలి గొన్న పేదోడు ప్రభుత్వం స్థలాంల్లో గుడిసే వేసుకున్న రాత్రికి రాత్రే ఖాళీ చేస్తారు. అలాగేచిన్న పాటి గృహము నిర్మాణము నిర్మాణము చేపట్టాలంటే సవా లక్ష కారణాల చూపిస్తారు వారికి తెలియని నిబందనలు తెప్పించి మరి తీప్పుకుంటారు అదే వారికి ముట్ట చెప్పితే నిబందనలు గంగలో కలిసి పోయి వారికి రాజ మర్యాదులు చేసి మరీ అనుమతులు పూవ్వులో పెట్టి పంపుతారు. అలాంటి సంఘటన నంద్యాల నడిబొడ్డున పద్మావతి నగరులో చోటుకు చేసుకుంది. నంద్యాల పద్మావతి నగరు అంటే హైదరాబాదులోని ఫిలుంనగరు, బంజారవిల్స్, జూబిలీ విల్స్ అలాంటి విలువైన నగరులో అనమతులు గృహనికి నిర్మాణము మాత్రము(కమర్శిల్)కు అంటే అసుపత్రి నిర్మాణము చేట్టారనే అరోపనలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న మన్సుపల్ టౌన్ ప్లానింగ్ అనుమతులు గృహానికి ఇస్తే అదికారుల ,నాయకుల అండదండలతో ఏకంగా అసుపత్రి నిర్మించినట్లు తెలుసో _ంది. ఇందుకు పెద్దఎత్తున అమ్యామ్యాలు నాటి మున్సుపల్ అదికారులకు ముట్టినట్లు సమాచారము ప్రభుత్వం నిబందనలు పేద వారికేనా ఇలాంటి బడా బాబులకు వర్తించవా అంటు సామాన్యులు చెవులు కోరుకుంటున్నారు. నిబందనలకు విరుద్దంగా అసుపత్రి నిర్మించినా మున్సుపల్ అదికారులు ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వక పోవడములో ఉన్న అంతర్యమేమిటని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు అసపత్రి నుండి వెలువడుతున్న రోజు వారి వ్యర్థాలు చెత్త వాహనాల్లో వేయడముతో మెడికల్ వేస్తు మేనేజ్మెంట్ నిర్వహణలో పూర్తిగా విఫలంచెందారనే వాదనలు వినిపిస్తున్నాయి. కేవలము అసుపత్రిలో మనుషుల వ్యర్థాలు, సిరంజీలు దూది ఇతర నిషేదిత వ్యర్థాలను రోజువారి చెత్త వాహనానికి ఇస్తునట్లు తెలిసింది. హానికర వ్యర్థాల కలయికతో డంప్‌యాడు నుండ విష వాయువులు వెలవడి అ ప్రాంత ప్రజలకు అనేక వ్యాదుల వస్తున్నాయని అంటున్నారు. అయిన కూడా మున్సుపల్ అదికారులకు కనీసము చీమకుట్టినట్లు కూడా లేదు. అంటే దీని బట్టి చూస్తే దాని వెనక ఉన్న అంతర్యము ఏమిటనేది పాఠకులకు ఈ పాటికే అర్థము అయిఉండాలి మరీ?

# నాగప్ప కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం..



- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

పెద్దకడుబూరు,నవంబరు 13,ప్రభాతవార్త

మండల పరిధిలో కల్లుకుంట టిడిపి సీనియర్ నాయకుడు నాగప్ప అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందడంతో బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు మండల టిడిపి నాయకులతో కలిసి నాగప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎంతో చురుగ్గా పనిచేసే నాగప్ప అకస్మాత్తుగా చనిపోవడం చాలా భాదాకరమని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నాగప్ప ముందుండి పార్టీ విజయానికి పనిచేశార న్నారు. నాగప్ప కుటుంబానికి ప్రభుత్వం పరంగా రావాల్సి నవన్నీ అన్ని సకాలంలో తెప్పించి ఆయన కుటుంబానికి అన్ని విషయాల్లో పార్టీ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఏసేపు, దశరథ రాముడు,బాబురావు,విజయ్‌కుమార్,మీసేవ ఆంజనేయులు, నీలకంఠరెడ్డి, తాయప్ప,సర్దార్ భాషా, రఫిక్,వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం



కర్నూలు హాస్పిటల్, నవంబర్ 13, ప్రభాతవార్తః

కర్నూలు డిప్యూటి కమిషనర్ పి శ్రీదేవి అదేశాల మేరకు కర్నూలు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అఫీసర్ ఎం సుధీర్ బాబు పర్యవేక్షణలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కే చంద్రహాస్, స్టాఫ్ డిటిఎఫ్ వారి సిబ్బంది కలిసి కర్నూలు మండలంలోని వీకర్ సెక్షన్ కాలనీ ఉల్చాల గ్రామంలో బెల్టుషాపుల స్థావరాలపై దాడులు జరిపి వీకర్ సెక్షన్‌కాలనీకి చెందిన మాదిగ లక్ష్మీ వద్ద 16 మద్యం బాటిళ్ళను మరియు ఉల్చాల గ్రామానికి చెందిన చిన్న నాగమ్మ వద్ద 12 మద్యం బాటిళ్ళను నీడుజూరు గ్రామానికి చెందిన మద్దిలేటి వద్ద తెలంగాణ 30 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసులు నమోదుచేసినట్లు ఎక్సైజ్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కే చంద్రహాస్ తెలిపారు. ఈదాడులు కర్నూలు ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు సి రెహానబేగం, కే దుర్గా నవీన్ బాబు, కె రాజేంద్ర ప్రసాద్, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ కర్నూలు, నంద్యాల వారి సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసులు



నంద్యాల, నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి

జిల్లాఓ శాంతి భద్రతలు నేరా నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసులు పని చేస్తు ముందుకు సాగుతున్నారని విజిబుల్ అదికారులు అంటున్నారు. జిల్లా యస్‌పి అదిరాజ్ సింగ్ రానా అదేశాల మేరకు శాంతిభద్రల పిరరక్షణ నేరనివారనే లక్ష్యం విజిబుల్ పోలింగు ఎన్ఫోస్మెంట్ పనులు జరుగాలని జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌లకు యప్పి అదేశాలు జారీ చేశారు,. ఈకార య్రకమలో బాగంగామట్కా, జూదము, అక్రమ మద్యం,డ్రంకన్‌డ్రైవ్ రోడ్డు ప్రమాదాల నివారణకు మోటారు విహికల్ అక్ట్‌ను కట్టుదిట్టంగా అమలు చేయ్యడముతో పాటు విశ్రుత తనికీలు నిర్వహించడము జరుగుతుంది. ఇందులో బాగంగా జిల్లాఓ అన్ని పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంలో డ్రంక్ అండ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత _ంవ 35 కేసులు నమోదు చేసి 14వాహనాలుసీజ చేయ్యడము జరిగింది. ఎన్ఫోస్మెంట్ లో బాగంగా 120ఓపన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడము జరిగింది జిల్లాలో మోటారు వేహికల చట్టం అమలు చేస్తు 663 కేసులు నమోదు చేసి 257945 రూపాయలు జరిమాన విదించడము జరిగడిందన్నారు. డోన్ సబ్ డివిజన్‌పరిదిలో పేకాట అడుతున్న వారిపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడముతో పాటు 7 మందిని అరెస్టు చేసి రూ 9100 స్వాదీనము చేసుకోవడము జరిగింది. జిల్లాఓఎన్ఫోస్మెంట్ పనుల్లో బాగంగా జిల్లా పోలీసు అదికారలు నాటుసారా స్థావరాలపై మరియుఏ విక్రయదారులపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడముతో పాటు 19 బాటిల్స్ స్వాదీనము చేసుకోవడముతో పాటు ఇద్దరిని అరెస్టుచెయ్యడము జరిగింది. అంతే కాక వివద పోలీసు స్టేషన్‌ల్లో ప్రస్తుము సమాజంలో అడపిల్లలు మహిళలు య ఉవత ఎదుర్కొంటున్న సవాల్లు గురించి మరియుఏ ఏదైనా అపద సమయంలో డయల్ 100-112 పోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తోణమే పొందాలని సైబర్ నేరాగాల్ల వలో పడిన వారు 1930కి పోన్ చేసి సహాయం పొందాలనిఓ మరియు రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మరియు ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతిభద్రతలు నెలకోల్పుటకు పోలీసు అదికారులు అవగామణ కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడము జరిగింది. ప్రజల కోసం నంద్యాలపోలీసులు ఉన్నారనే భద్రత భావాన్నిప్రజల్లో పెంపొందించేందకు కృషి చెయుటకు రాత్రి పూట దొంగతనాలు అల్లర్లు గొడవలు జరుగకుండా అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క వేలిముద్రలు సేకరించడముతో పాటు కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే అకతాయిలపై మద్యం సేవించివాహాణాలు నడిపే వారిపై చర్యలు తీసుకునేచర్యల్లో బాగంగా మరియు రాత్రి వేల్లలో తిరిగే అనుమానస్పద వ్యక్తులను వచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణంగా తనికీ చేస్తూ స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై నిఘా ఉంచుతూ రాత్రి పహరాలను పటిష్టం చేస్తున్నామని విజిబుల్ ఎన్ఫోస్మెంట్ విబాగాల పోలీసులు అంటున్నారు.

## మరణించిన వారు జీవించి ఉన్న వారికి పాఠాలు చెబుతారు



కర్నూలు హాస్పిటల్, నవంబర్ 13, ప్రభాతవార్తః

మరణించిన వారు మీకు పాఠాలు చెబుతారు మృతదేహానికి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలపండని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ అన్నారు. మొదటి సంవత ్సరం వైద్య విద్యార్థు లకు మెడికల్ కళాశాలలో అనాటమీ డిపార్టుమెంట్ నందు బుధవారం "కేడావరిక్ ఓథ్" (మృతదేహంపై ప్రమాణం) నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యార్ధులకు మృతదేహాలే మొదటి గురువులని అందుకే అనాటమీ డిపార్టుమెంట్ యందు ఇక్కడ మరణించిన వారు జీవించి ఉన్నవారికి పాఠాలు చెబుతారు అని వ్రాసి ఉంటుందన్నారు. వైద్య విద్యార్థులు మృతదేహంపై ప్రాక్టికల్స్ నిర్వహిస్తారని మానవశరీరంలో అంతర్గతంగా ఏఏ భాగాలు ఎక్కడెక్కడ ఉంటాయి, ఎలా ఉంటాయి అని నేరుగా చూడడం స్పృశించడం ద్వారా తెలుసుకుంటారని మరణించి కూడ వైద్య విద్యార్థులకు పాఠాలు చెబుతున్న మృతదేహాలని వారి కుటుంబ సభ్యలను గౌరవించడం వారికి కృతజ్ఞత తెలపడం వైద్యుల బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.హరి చరణ్, డా.సాయి సుధీర్, డా.రేణుకదేవి, డా.విజయానంద్ బాబు, అనాటమి హెచ్ఓడి అండ్ ప్రొఫెసర్ డా.శోభారాణి, అసోసియేట్లు డా.ప్రశాంతి, సోమశేఖర్, విజయలక్ష్మీదేవి, అసిస్టెంట్ డా.అపర్ణ, డా.సోనీ ఝాన్సి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి క్షేత్రంలో కార్తీకదీపోత్సవం ఏర్పాట్లు పూర్తి



కర్నూలు అర్బన్, నవంబర్ 13, ప్రభాతవార్తః

నంద్యాల జిల్లాలోని యాగంటి క్షేత్రంలో నవంబర్ 15 కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల వైసీపీ జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెలే ్య కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని ఉమా మహేశ్వరమ్మ దంపతులు కార్తీక దీపోత్సవం కొరకు బుదవారం పూజకార్యక్రమం ద్వారా ప్రారంభించారు. ఈపూజా కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు వచే ్చ అవకాశం ఉందని ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆలయ కమిటీ వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ, ప్రజలు పాల్గొన్నారు.

## 71వ అఖిలబారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయండి



నంద్యాల, నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి

వికసిత్ బారత్ నిర్మాణ్‌లో బాగంగా జిల్లాలో 71వ అఖిలబారత సహకార వారోత్సవాలను విజయవంతము చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. కలెక్టరేట్ చాంబర్‌లో అఖిలబారత సహకార వారోత్పవాలన వాల్ పోస్టులను జిల్లా కలెక్టరు తో పాటుజిల్లా సహకార అదికారి వెంకటసుబ్బయ్య డ్వామా పిడి .నార్దనరెడ్డి ఇతర సహకార శాఖ అదికారులుఅవిస్కరించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ మెరుగైన వికసిత్ బారత్ నిర్మాణంలో బాగంగా వివిద రంగాలలో పహకార రంగాల అబివృద్ది సంఘాల విజయగాధలను తెలియపరచే లక్ష్యంతో సహకార వారోత్సవాలను ఈనెల 14నుండి 20వ తేది వరకు నిర్వహిస్తూన్నామని వాటిని విజయవంతము చేయాలన్నారు. గత సంవత్సరములో జరిగిన అబివృద్దిని సమీక్షించుకుని భవిఇషత్తుకు కావల్సిన ప్రణాళికలను తయారు చేసి అమలెఉ పరచడము సహకార వ్యవస్థలో జరిగే మార్పులను నూతన చట్టాలను సభ్యులకు తెలియచేస్తూ ప్రజలతో సహకార ఉద్యము పట్ల నమ్మకాన్ని అసక్తిని కలుగ జేయడము సహకార వారోత్సవాల ముఖ్యఉద్దేశ య్రమన్నారు. ఈ నెల 14వతేది సహకార ఉద్యమాన్ని బలోపేతము చేయడం 15వ తేది సహకార రంగం నందు నూతన అవిస్కరణలు సాంకేతిక సుపరిపాలన 16వ తేది వ్యవస్థాపక ఉద్యోగకల్పన నైపుణ్యాబివృద్ది ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర 17వ తేదిన అబివృద్ది స్థలంగా మార్యడమొ 18వ తేదిసహకార సంఘాల మద్య సహకారము పెంపొందించడము 19వ తేదిన మహిళ యువత బలహీన వర్గాల సహకార రంగము 20వ తేదినర సుస్థిర అబివృద్ది సాదించుటకు మరియు ప్రపంచ అవిస్కరణ దిశగా తీసుకు వెల్లడములో సహకార సంఘాల పాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహించడము జరుగుతోందని కలెక్టరు చెప్పారు.

## ఆరోగ్య విద్య మరియు పరిశుభ్రత యొక్కప్రాముఖ్యతను వివరించాలి



కర్నూలు హాస్పిటల్, నవంబర్ 13, ప్రభాతవార్తః

ఆరోగ్య విద్య మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్యబృందం ఇంటివద్దనే అందిస్తుంది. కర్నూలు జిల్లా డిఎంహెచ్ఓ చాంబర్‌లో డిఎంహెచ్ఓ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎన్‌సిడి 3.0 క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం వాల్ పోస్టర్ ప్రారంభం ప్రధాన అంశాలుగా చర్చించబడ్డాయి. ఈస్క్రీనింగ్‌లో గ్రామీణ ప్రాంతంలో ఒక ఎంఎల్ చ్పీ/సిహెచ్ఓ, ఎఎన్ఎం ఆశా మరియు పట్టణ ప్రాంతంలో నర్సు, ఎఎన్ఎం, ఆశాలు కలిపిన బృందం గృహ సర్వే నిర్వహిస్తుంది. ఈస్క్రీనింగ్ కోసం మొత్తం 909 మంది ఆరోగ్యసంరక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వబడింది. వీరిలో మెడికల్ అఫీసర్లు 127, సిబ్బంది నర్సులు 28, సిహెచ్ఓ/ఎంఎల్‌హెచ్‌పిలు 428, ఎఎన్ఎంలు 326 మంది శిక్షణ పొందారు ఈస్క్రీనింగ్ ప్రతివారం 5 రోజులు (సోమవారం నుండి శుక్రవారం) జరుగుతుంది. ప్రతి బృందం రోజుకు ఐదు ఇండ్లను పరిశీలిస్తుంది. ఈస్క్రీనింగ్ నిజ సమయ అన్‌లైన్ డేటా నమోదు చేస్తు నాణ్యమైన సేవలు అందిస్తారు. ఈస్క్రీనింగ్ 18 సంవత ్సరాలు పైబడిన వారందరికి నిర్వహించబడుతుంది. ముఖ్యంగా మౌఖీక, రొమ్ము మరియు సర్వికల్ క్యాన్సర్‌లతో పాటు హైపవర్ టెన్షన్ మరియు డయాబెటిస్ స్క్రీనింగ్ చేస్తారు. ఈసర్వే ద్వారా ఆరోగ్య మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్య బృందం అందిస్తుంది. అనుమానిత కేసులను పిహెచ్‌సి/యూపిహెచ్‌సి మెడికల్ అఫీసర్‌కు పంపుతారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే/ఎన్‌సిడి ప్రొగ్రామ్ అధికారి హేమలత, మలేరియా అధికారి నూకరాజు, డెమో శ్రీనివాసులు, డిపిహెచ్‌ఎన్ఓ ఇందిరా, ఏపీడియాజిస్టు వేణుగోపాల్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



ఆళ్లగడ్డ, నవంబర్ 13, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ పట్టణం విశ్వరూప నగర్ శ్రీశ్రీశ్రీ కాళిమాత దేవాలంలో వెలసిన జగద్గురు శ్రీమద్దిరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం నందు స్వామివారు భూమి మీద అవతరించిన 416వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ కాళిమాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రాచారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధల ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు విల్లనూరు సత్యమయ్య ఆచారి ఉదయం స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రవీ ంద్రాచారి దంపతులచేత పూజలు నిర్వహించారు. చేరి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో వైభవంగా బ్రహ్మంగారి జయంతోత్సవాలు

- వైభవంగా శ్రీ వీరబ్రహ్మేం ద్రస్వామి జయంతి ఉత్సవాలు
- నేలమఠంలో కన్నులపండువగా స్వామివారి కల్యాణోత్సవం



బనగానపల్లె, నవంబర్13, ప్రభాతవార్త:

కాలజ్ఞాన తత్వవేత్త విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జయంతి ఉత్సవాలు బనగానపల్లె పట్టణంలోని శ్రీ బ్రహ్మంగారి ప్రథమ పీఠం నేలమఠంలో బ్రహ్మంగారి విరచిత కాలజ్ఞాన ప్రతులున్న గరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానంలో కాలజ్ఞానం రాసిన గవులున్న రవ్వలకొండ క్షేత్రంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మంగారి ఆలయాల్లో ఉదయం నుంచే స్వామివారికి ద్వారాపూజ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, జన్మదిన విశేష పూజలు చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. నంద్యాల రహదారిలోని జుర్రేరు వద్దున ఉన్న శ్రీ బ్రహ్మంగారి ప్రథమ పీఠం నేలమఠంలో ఆలయ అనువంశిక అర్చకుడు శ్రీనివాసచారు ్యలు ఆధ్వర్యంలో శ్రీ గోవింద మాంబాసమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ కల్యాణోత్సవంను తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు.

## సమాజంలోని అందరికి జీవితకాల అభ్యసన పై అవగాహన




నందికొట్కూరు,నవంబర్ 13,ప్రభాతవార్త:

స్తానిక మండల సమాఖ్య పొదుపు భవన్ నందు ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటి) వాలింటీర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జిల్లా నోడల్ ఆఫీసర్ బాస్కర్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం 15 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల చదువు రాని నిరక్షరాస్యులకు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. మండలానికి 63 కేంంద్రాలు కేటాయించారని ఒక్కొక్క సెంటారుకు పది మంది సభ్యులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ.సుబ్రమణ్యంశర్మ, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, మండల విద్యాధికారి పి.సుబాన్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు వెంకటేశ్వరమ్మ, మార్తామ్మ, ఎ.పి,యం.శ్రీనువాసులు,సీసీలు రమణయ్య, దాస్,కృష్ణమూర్తి, వివిధ గ్రామాల నుండి వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంధాలయ వారోత్సవాలు

ఆదోని,నవంబరు 13,ప్రభాతవార్త

నేటి నుండి 20వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయాధికారి బి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ ఆవశ్యకతను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ వారు 1968 నుండి ప్రతి ఏడాది నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకుని 14న డిక్షనరీ ఎగ్జిబిషన్,16న బుక్ ఎగ్జిబిషన్,పుస్తకాల పంపిణీ,18న ఎస్సే రైటింగ్ కాంపిటేషన్,20న బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ మురళీమోహన్,అసిస్టెంట్ గ్రంధాలయాధికారి సుధాకర్‌లు తెలిపారు.

# గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడిఓ



వెలుగోడు, నవంబర్ 13, ప్రభాతవార్తః

వెలుగోడు మండల అభివృద్ధి అధికారి మధుసూదన్‌రెడ్డి వెలుగోడులోని ఒకటి నుండి ఐదు సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జియో ట్యాగింగ్ మరియు ఎన్‌పిసిఐ స్కీంల గురించి చర్చించి తెలిపిన స్కీంలను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. వేల్పనూరు, రేగడగూడూరు గ్రామ సచివాలయాల్లో తనిఖీల్లో భాగంగా సర్వేలకు సంబంధించిన జియో ట్యాగింగ్ మరియు ఎన్‌పిసిఐ సర్వేలు గ్రామ సచివాలయ సిబ్బందికి పూర్తిచేయాల్సిందిగా ఎంపిడిఓ అదేశించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి పాలాభిషేకం చేసిన కప్పట్రాళ్ల ప్రజలు

- యురేనియం తవ్వకాలు నిలుపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి లకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన కప్పట్రాళ్ల మహిళలు



దేవనకొండ,నవంబరు 13,ప్రభాతవార్త

గత కొన్నిరోజులుగా కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లోని యురేనియం తవ్వకాల గురించి ప్రజలు భారీ ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. మొన్నటిదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యురేనియం తవ్వకాలను నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ ప్రజలు,మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు మంత్రులు రామనాయుడు,టీజీ భరత్,బిసి జనార్థన్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,ఎమ్మెల్యేలు శ్యాంబాబు, దస్తగిరి, ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లకి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మహిళలు,గ్రామప్రజలు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్త పరిచారు. మేము చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం విని మాకు న్యాయం చేసినందుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలియజేశారు. మా గ్రామం ఫ్యాక్షన్ నుండి బయటికి వచ్చిందని ఒక ఐపిఎస్ అధికారి మా గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ది చేశారని రాష్ట్ర ప్రభుత్వం చేయూతతో ఇంకా మేము అభివృద్ధి బాటలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున,ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ,చింతమాను రవికుమార్, చింపిరాన్న, రైతు సంఘం అధ్యక్షుడు కె రాజు,మంగలి వెంకన్న,మధు,గ్రామప్రజలు,మహిళలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.